DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, అక్టోబర్ 05, 2025



మావోయిస్ట్ ప్రభావిత

# గ్రామాలకు పోలీస్ భరోసా

- మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యటన
- వాగులు దాటి 120 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

4 లో




గ్రేటర్ హైదరాబాద్ ప్రయాణికులకు టీజీఆర్టీసీ బిగ్ షాక్

# సిటీ బస్సుల్లో ఛార్జీల మోత

- ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- 6వ తేదీ నుంచి పెంచిన ఛార్జీలు అమలు
- గ్రేటర్ హైదరాబాద్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ. 5 పెంపు
- నాలుగో స్టేజ్ నుంచి రూ. 10..
- మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ. 5 అదనపు ఛార్జీ
- ఈ-బస్సుల కొనుగోలు లక్ష్యం
- ఆదాయం సమకూర్చుకునేందుకు కసరత్తు

వివరాలు 2 లో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణించే సిటీ బస్సుల ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు, నూతన ఎలక్ట్రిక్ బస్సుల (ఈ-బస్సులు) కొనుగోలు వ్యయాన్ని సమకూర్చుకునేందుకు ఈ అదనపు ఛార్జీల పెంచడం జరిగిందని శనివారం ఒక ప్రకటనలో సంస్థ పేర్కొంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం, అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. పెంచిన ఈ అదనపు ఛార్జీలను సిటీ బస్సుల్లో సోమవారం నుంచి వసూలు చేయనున్నారు. టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం రాబోయే రెండేళ్లలో దశల వారీగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా నూతన ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వలన అదనపు వ్యయం పెరుగుతుంది. అందుకే చార్జీలు పెంచక తప్పడం లేదు" అని టీజీఎస్ఆర్టీసీ తన ప్రకటనలో పేర్కొంది.

-హైదరాబాద్, డిడి 9 వార్త

## రూ. 3600 కోట్ల భూమి సేఫ్

- ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా
- 36 ఎకరాల్లో ఆక్రమణ తొలగింపు
- కొండాపూర్ లో హైడ్రా కార్యాచరణ

5 లో

## స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలి: డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య పిలుపు

6 లో

# మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

- కొంపల్లిలో ఇస్మాయిలీ సివిక్ ఆధ్వర్యంలో నిర్వహణ
- 350 మందికి పైగా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు
- 30 మంది వైద్య నిపుణులతో ఉచితంగా పరీక్షలు
- రక్తపోటు, చక్కెర, బిఎంఐ, దంత, స్త్రీరోగ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్ తదితర వైద్య పరీక్షలు
- సహకరించిన జనాజెన్ ఫార్మా
- మందులు, ఆహారం పంపిణీ
- అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్
- ఇలాంటి శిబిరాలు తరచుగా జరగాలని ప్రసంసలు

2 లో



కొంపల్లి దేవేందర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఇస్మాయిలీ సివిక్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. సమీప బస్తీలు, నిర్మాణ ప్రదేశాల నుండి వచ్చిన 350 మందికి పైగా లబ్ధిదారులు ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 50 మంది చిన్నారులను కూడా పిల్లల వైద్యులు పరిశీలించారు ఈ మెగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద గౌడ్ పాల్గొన్నారు. సమాజానికి అవసరమైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 30 మంది ప్రముఖ వైద్యులు తమ సేవలను ఉచితంగా అందించారు.

హైదరాబాద్, (డిడి9 వార్త)

# మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

## కొంపల్లిలో ఇస్మాయిలీ సివిక్ ఆధ్వర్యంలో నిర్వహణ



- **350 మందికి పైగా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు**
- **30 మంది వైద్య నిపుణులతో ఉచితంగా పరీక్షలు**
- **రక్తపోటు, చక్కెర, బిఎంఐ, దంత, స్త్రీరోగ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్ తదితర వైద్య పరీక్షలు**
- **సహకరించిన జనాజెన్ ఫార్మా**
- **మందులు, ఆహారం పంపిణీ**
- **అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్**
- **ఇలాంటి శిబిరాలు తరచుగా జరగాలని ప్రసంసలు**

**హైదరాబాద్, అక్టోబర్ 4 (డిడి9 వార్త) :** కొంపల్లి దేవేందర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఇస్మాయిలీ సివిక్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. సమీప బస్తీలు, నిర్మాణ ప్రదేశాల నుండి వచ్చిన 350 మందికి పైగా లబ్ధిదారులు ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 50 మంది చిన్నారులను కూడా పిల్లల వైద్యులు పరిశీలించారు ఈ మెగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద గౌడ్ పాల్గొన్నారు. సమాజానికి అవసరమైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 30 మంది ప్రముఖ వైద్యులు తమ సేవలను ఉచితంగా అందించారు. లబ్దిదారులలో చాలామందికి ఇది జీవితంలో మొదటిసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం. రక్తపోటు, రక్తంలో చక్కెర, బరువు (BMI) పరీక్షలతో పాటు దంత పరీక్ష, స్త్రీరోగ నిపుణులు, మూత్రపిండ వైద్యులు, ఎముకల నిపుణులు, సాధారణ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను జనాజెన్ ఫార్మా సహకారంతో ఉచితంగా అందజేశారు. రోగులకు పోషకాహార పానీయాలు, అల్పాహారం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మందాని, ఇస్మాయిలీ కౌన్సిల్ (సికింద్రాబాద్) అధ్యక్షులు మాట్లాడుతూ, "వైద్యులు, వాలంటీర్లు, భాగస్వాములు అందరి సహకారంతోనే ఈ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది" అని కృతజ్ఞతలు తెలిపారు. సమీర్ మార్ఖానీ, గౌరవ కార్యదర్శి మాట్లాడుతూ, "ప్రజల భారీ స్పందన ఈ తరహా శిబిరాలు ఎంత అవసరమో చూపిస్తోంది" అన్నారు. రాజు యాదవ్ అనే 47 ఏళ్ల కూలీ తన అనుభవాన్ని పంచుకుంటూ, "మేము తరచుగా పని కోసం చోటుచోట్ల తిరుగుతుంటాం. తాగునీరు, సరైన ఆహారం, నివాస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యాయి. ఈ శిబిరం ద్వారా నిపుణులను కలుసుకొని మార్గదర్శనం పొందాం. పోషకాహార సప్లిమెంట్లు కూడా అందించారు" అన్నారు. కె.పీ. వివేకానంద గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో రెండోసారి ఇంత పద్ధతిగా, సమగ్రంగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం శ్లాఘనీయం. ప్రత్యేక నిపుణుల కోసం వేర్వేరు కేబిన్లు ఏర్పాటు చేసి, ఉచిత మందులు అందించడం గొప్ప విషయం. ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహించాలని కోరుకుంటున్నాం" అన్నారు. ఈ కార్యక్రమాన్ని కొంపల్లి జిహెచ్ఎంసి హెల్త్ అండ్ సానిటేషన్ విభాగం సహకారంతో నిర్వహించారు.







# సిటీ బస్సుల్లో ఛార్జీల మోత




- **ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు కీలక నిర్ణయం**
- **ఈబస్సుల కొనుగోలు లక్ష్యం**
- **ఆదాయం సమకూర్చుకునేందుకు కసరత్తు**
- **అక్టోబర్ 6వ తేదీ నుంచి పెంచిన ఛార్జీలు అమలు**
- **గ్రేటర్ హైదరాబాద్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ. 5 పెంపు**
- **నాలుగో స్టేజ్ నుంచి రూ. 10..**
- **మెట్రో డీలక్స్, ఈమెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ. 5 అదనపు ఛార్జీ**

**హైదరాబాద్, అక్టోబర్ 4 డిడి9 వార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణించే సిటీ బస్సుల ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు, నూతన ఎలక్ట్రిక్ బస్సుల (ఈబస్సులు) కొనుగోలు వ్యయాన్ని సమకూర్చుకునేందుకు ఈ అదనపు ఛార్జీల పెంచడం జరిగిందని శనివారం ఒక ప్రకటనలో సంస్థ పేర్కొంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం, అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.

### ఛార్జీల పెంపు వివరాలు

పెంచిన ఈ అదనపు ఛార్జీలను సిటీ బస్సుల్లో సోమవారం నుంచి వసూలు చేయనున్నారు. ఇది వివిధ రకాల బస్సు సర్వీసులకు వర్తించనుంది.

సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో:

మొదటి మూడు స్టేజీల వరకు రూ. 5 (ఐదు రూపాయలు) పెంపు.

నాలుగో స్టేజ్ నుంచి రూ. 10 (పది రూపాయలు) పెంపు వర్తిస్తుంది.

మెట్రో డీలక్స్, ఈమెట్రో, ఏసీ సర్వీసుల్లో:

మొదటి స్టేజీకి రూ. 5 (ఐదు రూపాయలు) అదనపు ఛార్జీ.

రెండో స్టేజీ నుంచి రూ. 10 (పది రూపాయలు) అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. ఈ పెంచిన ఛార్జీలు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో నడిచే అన్ని సిటీ బస్సులకు వర్తిస్తాయని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది.

### ఈ-బస్సుల కొనుగోలు లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం రాబోయే రెండేళ్లలో దశల వారీగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు చర్యలు చేపట్టింది. ఈ ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయాన్ని భరించేందుకుగానూ సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీ విధించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 25 డిపోలలో, ఆరు డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఈ ఏడాదిలో మరో 275 ఈబస్సులు అందుబాటులోకి రానున్నాయి. "ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోయడం కష్టంగా మారింది. ముఖ్యంగా నూతన ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వలన అదనపు వ్యయం పెరుగుతుంది. అందుకే చార్జీలు పెంచక తప్పడం లేదు" అని టీజీఎస్ఆర్టీసీ తన ప్రకటనలో పేర్కొంది.



# ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేయాలి

- **మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య**

**మంగపేట అక్టోబర్ 04(డీడీ9వార్త)**



ములుగు జిల్లా మంగపేట మండలం షెడ్యూల్ ఏరియాలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేసి ఆదివాసి గిరిజనులకు అన్ని స్థానాలు కేటాయించాలని మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ ను మరియు ఎంపీడీవో ను కలిసి మెమొరాండం ఇచ్చిన ఆదివాసి ప్రజాసంఘాలు పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ షెడ్యూల్ ప్రాంతం చట్టం ప్రకారం ఆర్టికల్ నెంబర్ 243 టి ప్రకారం నాన్ షెడ్యూల్ ఏరియాలో జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్స్ వర్తిస్తాయని సూచిస్తుంది కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఆర్టికల్ నెంబర్ 243 జెడ్ సి మరియు 244వ ఆర్టికల్ కింద క్లాస్ (1)లో పేర్కొనబడిన షెడ్యూల్ ప్రాంతాలకు మరియు క్లాస్ (2) లో పేరుకోనబడిన ఆదివాసి ప్రాంతాలకు వర్తించదు తెలంగాణ ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ 1359 పస్లీ ప్రకారం ట్రైబల్ ఏరియాలో గిరిజనేతరాలకు పట్టాలు ఇవ్వడం కానీ నివాసం ఉండడం గానీ నిషేధం ఉన్నప్పుడు షెడ్యూల్ ఏరియాలో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ నోటిఫికేషన్ జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం తక్షణమే షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి గిరిజన చట్టాలను విస్మరించి ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్లను రద్దుచేసి గిరిజన ప్రాంత పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ చట్టం 1996 మరియు 1998 ది ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రిజర్వేషన్ ఇస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలి ఏజెన్సీ ప్రాంతంలో 1/59 ప్రకారం గిరిజనేతరుల వలసలు చట్ట విరుద్ధమైనప్పుడు ప్రజా ప్రతినిధులుగా గిరిజనేతరులకు రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధమె పంచాయతీ రాజ్ ఎక్స్టెన్షన్ (షెడ్యూల్ ప్రాంత) చట్టాలు షెడ్యూల్ ప్రాంతాలలో అమలు చేయాలని ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దుచేసి షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో ఆర్టికల్ నంబర్ 244 ప్రకారంగా 5వ షెడ్యూల్ ప్రాంతంలో అన్ని జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలను ఆదివాసి గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ రీ నోటిఫికేషన్ ఇవ్వాలని లేనియెడల జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు గిరిజన గుడెలు గ్రామాలలో ఎలక్షన్లు బహిష్కరిస్తామని తెలుపుతూ ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, ఉద్యోగ సంఘం నాయకులు గొప్ప సమ్మారావు, మద్దెల అంజయ్య, కొండ చెంచయ్య ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు తాటి నాగరాజు, నల్లబోయిన లక్ష్మణరావు, తోలేం నరసింహారావు, పోదెం నాగేష్, అనేబోయిన సమ్మయ్య, కుర్సం రమేష్, తోలేం సుధాకర్, ఎట్టి సారయ్య, తదితరులు పాల్గొన్నారు

# లడ్డుప్రసాదం దక్కించుకొన్న కల్వకుంట్ల విక్రమ్ రావు

**మంగపేట,అక్టోబర్ 04(డీడీ9 వార్త):**

మంగపేట మండలం కమలాపురం గ్రామం శ్రీ సితారామ చంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం దగ్గర తొమ్మిది రోజులు పూజలందుకొన్న లడ్డు ప్రసాదం వేలం జరుగగా 42వేలకు కమలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లుడు వరంగల్ కు చెందిన కల్వకుంట్ల విక్రమ్ రావు దక్కించుకొన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర....

**అక్టోబర్ 4 డి డి 9 వార్త వెంకటాపురం.(నూగురు)**



వెంకటాపురం మండల కేంద్రంలో గల మహాలక్ష్మి గుడి అమ్మవారి వీధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిష్టించిన దుర్గామాత ప్రతిమకు తొమ్మిది రోజులపాటు భక్తులు విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. నవరాత్రులు పూర్తయిన అనంతరం శనివారం మధ్యాహ్నం అమ్మవారి మండపం వద్ద కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రులు అమ్మవారి అలంకరణకు ఉపయోగించిన చీరలను వేలం వేయడం జరిగింది. ఈ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి అలంకరణ ఉపయోగించిన చీరలను దక్కించుకున్నారు.. అనంతరం మండపంలో 11 రోజులు ఉన్న కలశం పాటను పూజారి చంద్రశేఖర్ గారు 110116.00 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. అదేవిధంగా అమ్మవారి వెండి ప్రతిమను తన్నీరు వెంకట్ గారు 28 వేల 16 రూపాయలకు వేలం ద్వారా దక్కించుకున్నారు.. ఈ వస్తువులను కమిటీ వారు వేలం అనంతరం బాజా భజంత్రీల నడుమ వారికి అప్పజెప్పడం జరిగింది..

**హోరు వానలో సాగిన అమ్మవార్ల శోభాయాత్ర..**

మండల కేంద్రంలో గల రజక వీధిలో అమ్మవారు, పాత సెంటర్లో గల అమ్మవారు, శివాలయం వీధిలో గల అమ్మవారుల శోభాయాత్ర హోరు వానలో సైతం యువతి యువకుల నృత్యాల మధ్య మహిళల కోలాటాల మధ్య..భక్తి శ్రద్ధలతో ఘనంగా ఊరేగించి, అనంతరం బల్లకట్టు వాగులో నిమజ్జనం చేయడం జరిగింది.







# ప్రజావాణి కార్యక్రమం రద్దు.

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డి డి 9 వార్త ములుగు**

జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గిరిజన ప్రాంతాల్లో గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



- **ఐటీడీఏ ఏడీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు**

**బూర్గంపాడు, అక్టోబర్ 04 (డిడి 9 వార్త)**

మారుమూల ఏజెన్సీ మండలాల్లోని ఆదివాసి గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సైదులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ లను ఆదేశించారు. శనివారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు డాక్టర్ సైదులు మొరంపల్లి బంజరా పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును, అలాగే నిర్వహిస్తున్న రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, ఐదు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా టిఫా స్కానింగ్' చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీల్లో గర్భిణీ స్త్రీల నమోదును పెంచాలని, డెలివరీ కోసం వచ్చే వారికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించి, సరైన చికిత్సలు అందించి, తగినన్ని మందులు అందించాలని స్పష్టం చేశారు. వర్షాకాలం నడుస్తున్నందున పీహెచ్‌సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే, పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్ల ముందు, వెనుక నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, పీహెచ్‌సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా, డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని డాక్టర్ సైదులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ సాహితి, పాయం శ్రీనివాస్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మావోయిస్ట్ ప్రభావిత గ్రామాలకు 'పోలీస్ భరోసా'

- **మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యటన**
- **వాగులు దాటి 120 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ**

**భద్రాచలం అక్టోబర్ 04 ( డిడి 9 వార్త )**



భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ నాయకత్వంలో పోలీస్ శాఖ గిరిజనులకు అండగా నిలిచింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఏఎస్పీ గారు ప్రత్యేక బృందంతో కలిసి వాగులు దాటుకుంటూ చర్ల మండలంలోని ఛత్తీస్ఘడ్ సరిహద్దు గ్రామాల్లో పర్యటించారు. బట్టిగూడెం, బత్తినపల్లి, రామచంద్రాపురం వంటి మూడు మారుమూల, మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని దాదాపు 120 కుటుంబాలను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్, చర్ల సీఐ రాజు వర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

**నిత్యవసర వస్తువులు పంపిణీ**

వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ సహకారంతో నిత్యావసర వస్తువుల కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ గారి మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధి, ఆరోగ్య జాగ్రత్తలపై ఏఎస్పీ సూచనలు**

మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే తమ లక్ష్యమని ఏఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**మావోయిస్టులకు సహకరించవద్దని హెచ్చరిక**

ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ గారు అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని గిరిజన ప్రజలను కోరారు. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మావోయిస్టులకు సహకరిస్తే, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించేందుకు ముందుకు వచ్చిన నెస్లే కంపెనీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.






# ఇసుక తవ్వకాలపై జిల్లా సమగ్ర నివేదిక విడుదల

- **ప్రజల నుండి అభ్యంతరాలు, సలహాల స్వీకరణకు తుది గడువు అక్టోబర్ 25**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (డిడి9 వార్త )**

భద్రాద్రికొత్తగూడెంజిల్లాలోఇసుకతవ్వకాలకుసంబంధించిరూపొందించినజిల్లా సమగ్రనివేదిక (DSR)నుజిల్లాకలెక్టర్‌గౌరవశ్రీజితేష్‌పాటిల్‌గారువిడుదలచేశారు. ఈ నివేదికపై ప్రజల నుండి అమూల్య సలహాలు, సందేహాలు మరియు అభ్యంతరాలను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లాలో ఇసుక తవ్వకాల నిర్వహణ, పర్యావరణ ప్రభావం, లభ్యత మరియు ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్థాయి అధ్యయనం నిమిత్తం కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ గారు గతంలో జిల్లాలోని సాంకేతిక శాఖలైన నీటిపారుదల, భూగర్భజల, గనులు మరియు భూగర్భశాఖ, ప్రాజెక్ట్ ఆఫీసర్ (టీఎస్ఎండీసీ), ఫారెస్ట్, రెవెన్యూ మరియు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వంటి కీలక కార్యాలయాల అధికారులకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖాధిపతులు సమర్పించిన వ్యక్తిగత నివేదికల ఆధారంగా జిల్లా సమగ్ర నివేదిక (DSR)ను అధికారులు రూపొందించారు. ఈ నివేదిక ప్రస్తుతం ప్రజల సమాచార నిమిత్తమై https://kothagudem.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడింది. జిల్లా సమగ్ర నివేదికపై ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా సలహాలు ఉంటే, ప్రజలు తేదీ 04.10.2025 నుండి 25.10.2025 లోగా వాటిని సమర్పించాలని కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ గారు విజ్ఞప్తి చేశారు.



ప్రజలు తమ అభిప్రాయాలను admgktdm@gmail.com ఈమెయిల్‌కు లేదా గనులు మరియు భూగర్భ శాఖ వారి కార్యాలయము, రూమ్ నెం. S11, IDOC, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 507115 చిరునామాకు వ్రాతపూర్వకంగా పంపవలసినదిగా కలెక్టర్ కార్యాలయం స్పష్టం చేసింది

# రూ. 3600 కోట్ల భూమి సేఫ్



- **ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా**
- **36 ఎకరాల్లో ఆక్రమణ తొలగింపు**
- **కొండాపూర్ లో హైడ్రా కార్యాచరణ**

**డి డి 9 వార్త హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం లోని కొండాపూర్లో దాదాపు రూ.3600 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపం లోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉంది. ఆ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును హైడ్రా చేపట్టింది. అందులో తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించిన హైడ్రా. భారీ బందోబస్తు మధ్య అక్కడ షెడ్డులను తొలగించిన హైడ్రా. ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు పెట్టిన హైడ్రా.








# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయం: మంత్రి ప్రభాకర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. శనివారంజూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.2.16 లక్షలతో సీసీ రోడ్లకు, కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశామని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. రూ.54 లక్షలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. దీని పక్కన ఉన్న స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పిల్లల గేమ్స్ ఆడుకోవడానికి, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. హైదరాబాద్‌లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడికి శ్రీ గాయత్రి అమ్మవారి ఆలయంలో సన్మానం

**భద్రాచలం అక్టోబర్ 04 డిడి 9 వార్త**

ఈరోజు భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ను రాజుపేట కాలనీలోని శ్రీ గాయత్రి అమ్మవారి ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం.రాం బ్రహ్మాచారి గారు అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ను శాలువతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, తీర్థప్రసాదాలను ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి రెడ్డి కృష్ణమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, సంఘం గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహన్రావు, ఉపాధ్యక్షులు ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, యాటకాని సత్యనారాయణ, బంధు నరసింహారావు, బి. బన్సీలాల్, ఐ.వి.వి. సత్యనారాయణ, తోట నాగేశ్వరరావు తదితర కమిటీ నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.



# వైభవంగా దుర్గమ్మ వారి శోభా యాత్ర



**చర్ల, అక్టోబర్ 04 (డిడి 9 వార్త)**

ఈరోజు చర్ల గ్రామంలో చిన్న ఇంద్రకీలాద్రి ఆలయం, త్రికూట దేవాలయం, శివాలయం, గొల్లకట్ట మండపం లో కొలువుదీరిన దుర్గమ్మ వారు నవరాత్రులు ముగించుకొని శోభాయమానంగా యాత్రకు బయలుదేరారు ఈ వేడుకల్లో గ్రామంలోని అశేష భక్తజనం , భవానీలు, , చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆటపాటలతో, నృత్యాలతో అమ్మవారి పై ఉన్న తమ భక్తిని చాటుకున్నారు. ఈరోజు చర్ల వీధులన్నీ డీజే లతో, డప్పు వాయిద్యాలతో మారుమ్రోగాయి. విచిత్ర వేషధారణలో కళాకారులు పిల్లలను, పెద్దలను అందరిని అలరించారు. అన్నీ ఆలయ కమిటీల సభ్యులు ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



# మంత్రి పొంగులేటికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ కిరణ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 4 (డీడీ9 వార్త):**

దసరా పండుగ సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి, సామాజిక సంక్షేమం, ప్రజల అభివృద్ధి కోసం ఇరువురూ కలసి ముందుకు సాగాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ అందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం తీసుకురావాలని కోరారు.



# వెంకటాపురంలో కాంగ్రెస్ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశం

- **రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి**
- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ**

**వెంకటాపురం నూగూరు అక్టోబర్ 4 డిడి 9 వార్త )**



ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో నేడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సొసైటీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సమావేశం కు ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ విచ్చేసి కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. వీరితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, డీసీసీ సొసైటీ చైర్మన్ చిడెం మోహనరావు, వెంకటాపురం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, చిడెం శివ, మన్యం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై దృష్టి**

రానున్న ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్య నాయకులు దిశా నిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులకు ఫారాలను అందజేసి, వ్యక్తిగత వివరాలను నింపి పార్టీకి అందించాలని కోరారు. ఆశావాహుల వివరాలను పార్టీ పునఃపరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు.

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి**

పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి కార్యకర్తలు పూర్తి మద్దతు అందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో, వాడవాడలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత కరెంటు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, తమ వారిని ఎన్నుకోవడం ద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులు విచ్చేసిన అభ్యర్థులకు కార్యకర్తలకు సమగ్రమైన దిశానిర్దేశం చేశారు.

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- **కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలి: డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య పిలుపు**

**కొత్తగూడెం, అక్టోబర్ 5 (ఆదివారం):**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ సత్తా చాటాలని, ఇందుకోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ఏకమై కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం క్లబ్‌లో శ్రీ పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగింది.పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈరోజు కొత్తగూడెంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవర్గాల్లో కూడా శాసనసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు అక్టోబర్ 6 సోమవారం ఉదయం పినపాక, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గాల్లో ముగింపు సమావేశాలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఎంపిక ప్రక్రియ**

ప్రతి జెడ్పీటీసీ నియోజకవర్గానికి ముగ్గురు సభ్యలను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులను కూడా పార్టీ తుది నిర్ణయం తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటుందని ఆయన వివరించారు.

**రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి నివాళులు**

సమావేశం ప్రారంభానికి ముందు దివంగత నాయకులు శ్రీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి అకాల మరణంపై చింతిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ 2 నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వేదికపై ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి, స్థానిక ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు.ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీలైన మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# "స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల గెలుపే లక్ష్యం"

- **సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**

**భద్రాచలం అక్టోబర్ 04 డిడి 9 వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ , సర్పంచ్ స్థానాలు అత్యధికంగా గెలుపొందడమే లక్ష్యంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.


శనివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నానిపెల్లి భద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, సీపీఐ శ్రేణులు ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ బలంగా ఉన్న చోట్ల సీపీఐ అభ్యర్థులు కచ్చితంగా పోటీ చేస్తారని స్పష్టం చేశారు. సీపీఐలో పోటీ చేసేందుకు ఆశావాహులు, అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, పార్టీ నిర్ణయం మేరకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే, మిత్రపక్షంగా ఉండే పార్టీతో పొత్తులు పెట్టుకునే అవకాశం కూడా ఉందని ఆయన సూచనప్రాయంగా పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నుప పోతయ్య, సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు, మాజీ ఎంపీటీసీ పాల్వంచ రామారావు, మండల సహాయ కార్యదర్శులు సల్ల లక్ష్మీనారాయణ, కోటి ముత్యాలరావు, మండల కార్యవర్గ సభ్యులు పాలెం సత్యనారాయణ, కల్లూరి సీతారాములు, మోట్ల రాజు, ఉప్పులూరి నాగరాజు, కోట శంకర్, కోడి రెక్కల రాజారావు, మడకం నానాజీ, కట్టం నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పోడియం ఆదిలక్ష్మి, దబ్బా శంకర్, నూప కన్నారావు, మల్లన్న నాగేశ్వరరావు, ఎస్కే జాకీర్ హుస్సేన్, ఎస్.కె ఖాజా, నుప రాము, గుండి సమయ, దబ్బా నాగేశ్వరరావు, నూప మోతీరు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యశ్రీ పేదలకు శ్రీ రామ రక్ష – బండి రమేష్

**కూకట్పల్లి, అక్టోబర్ 4(డి డి 9 వార్త)**

ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రంలోని కోట్లాది పేద, మధ్య తరగతి ప్రజలకు శ్రీ రామ రక్షగా నిలుస్తోంది. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ పథకం అనేక కుటుంబాలకు ఆదరణగా మారింది. కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ సాయి నగర్‌కు చెందిన పాలడుగు వెంకటకృష్ణా గారు కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ గారికి సమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించారు. రోగి పరిస్థితిని తెలుసుకొని ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ₹8,80,000 విలువ గల చెక్కును వెంకటకృష్ణా గారి స్వగృహంలో స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు



చందు గారు కూడా కార్యక్రమానికి హాజరై, "ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజాసంక్షేమ దృక్పథానికి అన్ని రాజకీయ పార్టీలు అండగా ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి టిడిపి నాయకుడు చిలుకూరి చందు, వినాయక నగర్ అధ్యక్షుడు సిద్దు, లక్ష్మణ్, పుష్ప రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, యుగేందర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మధు, రామ్మోహన్ రావు, భరత్, నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# 73 ఏళ్ల డీవీ శంకరరావు అరుదైన ఘనత.

- **మెడల్ , ప్రశంసా పత్రం అందజేస్తున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాచలం అక్టోబర్ 04 డిడి 9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డీవీ శంకరరావు అరుదైన రికార్డును నెలకొల్పారు. 73 ఏళ్ల వయసులో, గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకున్న ఆరు నెలల స్వల్ప వ్యవధిలోనే, కేరళ రాష్ట్రంలోజరిగినజాతీయస్థాయిపవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని ఏకంగా నాలుగు బంగారు పతకాలు సాధించారు. శంకరరావు సాధించిన ఈ అద్భుతమైన రికార్డును 'బెస్ట్ ఆఫ్ ఇండియా' సంస్థ అధికారికంగా గుర్తించింది. ఈ గుర్తింపునకు సంబంధించిన ఫోటో ఫ్రేమ్ మరియు మెడల్ పోస్ట్ ద్వారా పంపగా, వాటిని శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గారి చేతుల మీదుగా శంకరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, "73 ఏళ్ల వయసులో, బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా డీవీ శంకరరావు గారు సాధించిన ఈ రికార్డులు మన జిల్లాకే కాక, మన రాష్ట్రానికి కూడా గర్వకారణం," అని కొనియాడారు. ఆయనను చూసి యువత మరియు ఆయన వయసు వారు కూడా ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే వయసు అడ్డంకి కాదని ఆయన నిరూపించారని ఎస్పీ ప్రశంసించారు. శంకరరావుకు శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ రికార్డుల ఘనతలో కోచ్ కృషి కూడా ఉందని పేర్కొన్నారు. శంకరరావు పవర్ లిఫ్టింగ్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- **రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ**
- **ఎన్నికల హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కు తగిన బుద్ధి చెప్పాలి.**

**దుమ్ముగూడెం అక్టోబర్ 04 డిడి9 వార్త**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మండలంలో పార్టీ ఆధిపత్యాన్ని నిరూపించాలని బీఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి.రాంప్రసాద్, మానే.రామకృష్ణలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం దుమ్ముగూడెం మండలం గంగోలులోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రైతు నాయకులు జడ్పీటీసీ అభ్యర్థి సాగి.శ్రీనివాసరాజు తో పాటు , ఎంపీటీసీ అభ్యర్థులను సైతం భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు విమర్శించారు. అన్నదాతలు సకాలంలో ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, ముఖ్యమంత్రి, మంత్రులు పట్టించుకునే స్థితిలో లేరని ఆరోపించారు. కేసీఆర్ గారు చేపట్టిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకొని దాచుకొనే ప్రయత్నం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కోరుతూ, జడ్పీటీసీ అభ్యర్థి వాసురాజు గారి గెలుపు తథ్యం అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలాన్ని నిరూపించాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, జడ్పీటీసీ అభ్యర్థి సాగి. శ్రీనివాసరాజు, మండల కన్వీనర్ కణితి రాముడు, కోకన్వీనర్ ఎండి జానీ పాషా, మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ, లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త.మల్లేష్, PACS డైరెక్టర్లు బొల్లి.వెంకటరావు, కాలువ. పూర్ణయ్య, పిసోడి.వెంకటేష్, పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు తునికి.కామేష్, అపకా.వీర్రాజు, సీనియర్ నాయకులు కొత్తూరు.సీతారామారావు తదితరులు పాల్గొన్నారు





